# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 22 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5




## చలో వరంగల్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

2





## భూభారతి చట్టంపై ప్రజలకు

# అవగాహన కల్పించేందుకు సదస్సులు

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**ప్రజా జ్యోతి జుక్కల్ ఏప్రిల్ ప్రతినిది 21** భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా సోమవారం పిట్లం, పెద్ద కొడపగల్ రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....సంబంధించిన భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు.ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి,గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓలు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు.అట్టి వాటిని రికార్డులలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓకు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పుపై

..మిగతా 2లో




## రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై బ్యాంకర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కలెక్టర్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 21.** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం ప్రత్యేక జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం లో కలెక్టర్ జూమ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పథకం లో యువతకు ఉపాధి కల్పనకు జిల్లాలో ఈ పథకం క్రింద 44630 దరఖాస్తులు రావడం జరిగిందని, జిల్లాకు 13,450 లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని తెలిపారు. మండలాల వారీగా బ్యాంకు బ్రాంచి ల వారీగా లక్ష్యాలను నిర్ణయించి ఆయా బ్యాంకులకు అందజేయడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను నియమించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి బ్యాంకర్ల ఆయా దరఖాస్తులను పరిశీలించి వెరిఫికేషన్ చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీలు నిర్దేశించడం త్వరితగతిన నిర్వహించాలని బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతకు ప్రభుత్వ సబ్సిడీలతో బ్యాంకుల రుణాలతో ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో ఎల్డిఏం రవికాంత్ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో భూభారతి చట్టంపై

# అవగాహన సదస్సు

రామారెడ్డి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల ప్రజా ప్రతినిధులు,ప్రజలు, రైతు అందరు మంగళవారం భూభారతి చట్టం గురించి అవగాహన సదస్సు కార్యక్రమం రామారెడ్డి రైతు వేదిక నందు ఉదయం 9.00 గంటలకు నిర్వహించ బడుతుంది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరు కానున్నారు. రైతులందర్యూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు భూ భారతి పై మీ సందేహాలను నివృత్తి చేసుకోగలరు. ప్రజల సందేహాలను, భూభారతి పై అవగాహన, రైతులలో సమస్యలను తీర్చేందుకు మార్గాలను నివృత్తి చేసేందుకు , తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకం యొక్క ఉద్దేశం గురించి అవగాహన కార్యక్రమం రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడతారని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికాంత్ తెలిపారు.





# రూ.35 వేలు పలికిన మామిడి తోట వేలం

నాగిరెడ్డిపేట్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద శివారులో గల ఉద్యానవన క్షేత్రంలో సోమవారం ఉద్యాన వన క్షేత్రాధికారి కమలాకర్ ఆధ్వర్యంలో మామిడి తోట వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో .ఉద్యాన వనక్షేత్రంలోని 50 మామిడి చెట్లకు గాను కనీస ధర 50 వేలతో వేలం నిర్వహించగా వేలంపాటలో ఆరుగురు పోటీ పడగా నాగిరెడ్డిపేట్ మండలంలోని గోలిలింగాల గ్రామానికి చెందిన నానిగారి గంగారాం రూ.35 వేలకు మామిడి తోట సొంతం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త అనిల్ రెడ్డి,సిబ్బంది ఉన్నారు.

# భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సులు

**మొదటి పేజీ తరువాయి...**

అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చుని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఉంటే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలుకు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓకు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి భూ భారతి చట్టం గురించి వివరించారు. త్వరలో అన్ని మండలాల్లో చట్టం అమలు కావడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో పిట్లం ప్రత్యేక అధికారి వామన్ రావు, కొడపగల్ మండల ప్రత్యేక అధికారి కిషన్,తహసీల్దార్ దశరథ్, ఆర్ ఐలు శితల్, అంజయ్య గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# చలో వరంగల్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

నాగిరెడ్డిపేట్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి లో ఈనెల 27న బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ మహాసభ సంబందించిన వాల్ పోస్టర్లను సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పండుగ వాతావరణంలో జరుపుకునే ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు భారీగా తరలివెళ్లేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వంశీకృష్ణ గౌడ్,నాయకులు మంగలి యాదగిరి,శ్రీనివాస్ గౌడ్,ఫరీద్,బాబురావు లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత ఎక్స్ గ్రేషియా చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ





**భద్రత పథకం ద్వార పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా**

**చనిపోయిన పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తాం**

**జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర**

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 21. పోలీసు భద్రత పథకం పోలీసు కుటుంబాలలో కొత్త వెలుగులు నింపుతూ ఆర్థిక భరోసా కల్పిస్తుందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ డి.రామన్, పి సి – 1512 కుటుంబానికి పోలీసు భద్రత నుండి మంజూరైన 8,00000/- లక్షల చెక్కును, రామన్ భార్య అనురాధ , కుమార్తె అఖిల కుటుంబసభ్యులకు కలిసి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర భద్రత చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసు శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. భద్రత స్కీమ్ ద్వారా చనిపోయిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమములో పోలీసు కార్యాలయం ఏవో అఫ్సరుద్దీన్, సూపరింటెంట్ నయీం తదితరులు పాల్గొన్నారు.



# పోషణ పక్షంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య, శ్రీమంతాలు

**సూపర్వైజర్ పద్మావతి**

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి ఏప్రిల్ 21 పిట్లం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో అంగన్వాడి టీచర్ సుశీల అంగన్వాడి కేంద్రములో సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య, శ్రీమంతాలు నిర్వహించారు.సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ.... పూర్వ ప్రాథమిక విద్యను ఆటపాటలతో నేర్పించాలని సూచించారు. ఆటపాటల ద్వారా శారీర అభివృద్ధి,భాషాభివృద్ధి, సృజనాత్మకత, సంసిద్ధత, ఆట,పాటలు వీటి అన్ని గురించి తల్లిదండ్రుల వివరించడం జరిగింది. తల్లులకు చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి పరిసరాలలో దొరికే తాజా కూరగాయలు ఆకుకూరలు తినాలని పోషక విలువలు కలిగిన ఆహారం ప్రతిరోజు తీసుకోవాలని వివరించారు.గ్భిణీలు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి వివరించారు. అంగన్వాడి సెంటర్లలో అందించే భోజనం, పాలు,గుడ్లు ప్రతిరోజు తీసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడీ టీచర్ సుశీల,అయా వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యంపై అపోహలు నమ్మవద్దు..!

**మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి**

రామారెడ్డి ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) రేషన్ షాపుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం పై వస్తున్న అపోహలను నమ్మవద్దని సోమవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దికుంట నర్స గౌడ్ తో కలిసి మండలంలోని మద్దికుంట దళితవాడలో గిరి లక్ష్మి ఇంట్లో ప్రభుత్వ సన్న బియ్యంతో చేసిన వంటతో భోజనం చేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ...! ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరుతున్నాయని, గిట్టని ప్రతిపక్షాలు సన్న బియ్యం లో నాణ్యత లేదని చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,రు. 500 కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు పంట రుణాల మాఫీ, వంటి పథకాలతో ప్రజలను ఆదుకుంటున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలలో పసలేదని, అబద్ధపు, అసత్యపు ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, ప్రజలు తీరస్కరించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి రాలేదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అంచలవారీగా అందజేయనున్నారని అన్నారు.

# జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం

**ఏఎంసీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి**

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి ఏప్రిల్ 21 బిచ్కుంద మండల కేంద్రంలో జొన్న కొనుగోలు కేంద్రాలను సోమవారం బిచ్కుంద మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ నల్చర్ బాలు ప్రారంభించారు. ఏఎంసి చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే జొన్న విక్రయించాలని కోరారు. క్వింటాలుకు ప్రభుత్వ మద్దతు ధర రూ.3,371 ఉందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు..రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని తెలిపారు.. అనంతరం ఏఎంసీ చైర్మన్ ను సొసైటీ చైర్మన్ నల్చర్ బాలు(శ్రీ హరి) ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి సొసైటీ చైర్మన్ నల్చర్ బాలు (శ్రీ హరి) సొసైటీ వైస్ చైర్మన్ యాదరావ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కంకణాల రాజేశ్వర్ శైవ దేవాలయంనీ సందర్శించారు

**ప్రజా జ్యోతి బాల్కొండ ఆర్ సి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో బెజ్జోర గుడిలోని "బెజ్జందేవి" బసవపురాణం లోని బెజ్జమహాదేవే కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కంకణాల రాజేశ్వర్, కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ వెల్లడి. భీంగల్ మండలం లోని బెజ్జోర గ్రామంలో గల అతి ప్రాచీన శైవ దేవాలయం, అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన బెజ్జమహాదేవి ఆలయాన్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు, రామన్నపేట చరిత్ర గ్రంథ రచయిత కంకణాల రాజేశ్వర్ సోమవారం సందర్శించారు. నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లోని బెజ్జోర గ్రామం "బెజ్జందేవి" గుడిలోని శిల్పం పాల్కురికి సోమన రాసిన 'బసవపురాణం' లోని బెజ్జమహాదేవి శిల్పమేనని ప్రముఖ చరిత్ర పరిశోధకుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ ద్వారా రూఢీ పరిచారు. ఒడిలో శిశువుతో అగుపించే ఈ విగ్రహం శివుణ్ణి పాపడినిచేసి లాలిస్తున్న బెజ్జమహాదేవినే దేవతగా గుడిలో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ప్రముఖ చరిత్రకారుడు కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ... అరుదైన చారిత్రక విగ్రహాలేన్నో ఈ దేవాలయంలో చూడవచ్చని అన్నారు. వీరశైవ భక్తుల శిల్పాలలో అక్కమహాదేవి విగ్రహం ప్రసిద్ధమైందిగా పేర్కొన్నారు. చాళుక్యశైలి గుడిలో కనిపించే మరొక దేవతాశిల్పం చాముండేశ్వరిది. ఇంకొకటి శైవ భక్తునిది. ఈ దేవాలయంలో రెండు శైలుల గణపతులు, ఒక షణ్ముఖుడు, రెండు శైలుల శివలింగాలు, ఒక లింగం వెనక కనిపిస్తున్న లగుడధారి పాశుపతుడు, కాలాముఖ శైవగురువు మున్నగు విగ్రహాల్ని



పరిశీలించడం జరిగిందని అన్నారు. గుడికి అనుబంధంగా మెట్లబావి కూడా ఉండేదని అది కాలక్రమేణ కనుమరుగై పోయిందని అన్నారు. సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ హైదరాబాదు నుండి ఫోన్ లో మాట్లాడారు. బెజ్జోర లోని బెజ్జమహాదేవి ఆలయాల్లోని శిల్పాలు, విగ్రహాల ఛాయాచిత్రాలను చారిత్రిక దృష్టితో పరిశీలించి, పరిశోధించి అనేక చారిత్రిక విషయాల్ని వెలుగులోకి తెచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామోజు హరగోపాల్ కంకణాల రాజేశ్వర్ తో ఫోన్ లో మాట్లాడుతూ 10వ శతాబ్దానికి చెందిన గణపతి, మరొక గణపతి 12వ శతాబ్దానికి చెందినది. 10, 11వ శతాబ్దాలకు చెందిన చాళుక్య శైలిలో గల గుండ్రని పానవట్టం, ఫంసానా విమానంతో కూడిన ఆలయాల నిర్మాణశైలి, 16వ శతాబ్దికి చెందిన శికాంజనేయుడు, శైవ సంప్రదాయానికి చెందిన రెండు జతల పాదాలు, 16వ



శతాబ్దానికి చెందిన వీరగల్లు విగ్రహం, అక్షరాలు చెరిగిపోయిన శాసన స్తంభం, శైవ సాధువుల ప్రతిష్ట లింగాలు, 15వ శతాబ్దికి చెందిన షణ్ముఖుని విగ్రహం పూజలందుకోవడం విశేషంగా పేర్కొనవచ్చని కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హర గోపాల్ విగ్రహాలన్నింటిని చూసి పలు ఆసక్తికర విషయాల్ని విషదీకరించారు. బెజ్జం దేవి ఆలయంలో 13వ శతాబ్దానికి చెందిన బెజ్జమహాదేవి విగ్రహం ఇక్కడ నెలకొని ఉండడం చాలా అరుదైన శిల్పాన్ని గుర్తించామని అన్నారు. ఇట్లాంటి విగ్రహాలు దేశంలో, రాష్ట్రంలో చాలా అరుదుగా కనిపిస్తాయని వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.



## ప్రతి ఒక్కరు దైవచింత చేస్తూ నడుస్తూ సన్మార్గంలో నడవాలి

### శ్రీ జ్యోతిర్వాసు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర సిద్ధాంతి శర్మ

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిథి ఏప్రిల్ 21** ప్రతి ఒక్కరూ భగవంతుని నామస్మరణ చేస్తూ సన్మార్గంలో నడవాలని శ్రీ జ్యోతిరు వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర సిద్ధాంతి శర్మ తెలిపారు. ఆదివారం రోజున సాయంత్రం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ అరుణ్ జ్యోతి– ప్రతాపరెడ్డి నిర్వహించిన శివ పంచాక్షరి జప యజ్ఞ సహిత కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ సిద్ధాంతి శర్మ మాట్లాడుతూ.... మనిషి పరిపూర్ణం కావాలంటే దైవచింతనలో ఉంటూ సన్మార్గంలో నడవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ మన దర్మం పట్ల విజ్ఞత కలిగి ఉండాలని తెలిపారు. గురువు పట్ల వినియం కలిగి ఉండాలని, గురువును పూజిస్తే సాక్షాత్తు భగవంతుని పూజించి నట్టు అని తెలిపారు. భగవంతుడు ఆర్భాటాలకు మోక్షం ఇవ్వడని, భక్తి, సమయంతో పూజిస్తే లభిస్తాడని తెలిపారు. మన ధర్మం చాలా పురాతనమైన సనాతనమైందని కావున ధర్మం గురించి తెలుసుకొని మానవ మనుగడ సాగించాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఆడపిల్లలు సాంప్రదాయంగా ఉండాలని, బొట్టు గాజులు తప్పకుండా ధరించాలని సూచించారు. భగవంతునికి గురువుగారి సూచనలతో ధ్యానం, కీర్తన, అర్చనాల, ఆచరణ ద్వారా ఈశ్వర అనుగ్రహం పొందవచ్చు అని తెలిపారు. ఈ సమస్త మానవలోకానికి శ్రీరామచంద్రుడే స్ఫూర్తి అని, ఆదర్శమని తెలిపారు. శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. హాస్పిటల్ లో పేద ప్రజలకు అన్నదానం అందిస్తున్నామని తెలిపారు. వచ్చే శివరాత్రి రోజున జల లింగాన్ని తయారుచేసి ప్రత్యేక పూజలు విద్యాపీఠంలో చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరుణ్ –ప్రతాప్ రెడ్డి, సిద్ధాంతి గారి శిష్యులు శ్రీరామ్ శ్రీనివాస్, విజయ్ సెట్, సతీష్ సెట్, మండల ప్రజలు, పలు హిందూ సంఘాల సభ్యులు, హిందూ బంధువులు, పాల్గొన్నారు.



## మహిళను కాపాడిన పోలీసులకు ఎస్పి రివార్డు

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిథి ఏప్రిల్ 21** పిట్లం గ్రామానికి చెందిన ఒక మహిళా కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనోవేదనకు లోనై, గ్రామ శివాలయం సమీపంలోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేయగా విధి నిర్వహణలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అ మహిళ ప్రాణాలు కాపాడిన పిట్లం పోలీసు సిబ్బంది రవిచంద్ర గౌడ్, మారుతిను కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వారి ధైర్యసాహసాలను మెచ్చుకుంటూ.. వారికి నగదు పురస్కారాన్ని అందజేశారు. ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. ప్రజల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అత్యుత్తమ సేవలు అందించిన సిబ్బందిని ఎల్లప్పుడూ గుర్తిస్తామని తెలిపారు.



## బాజిరెడ్డి ఎంట్రీతో గులాబీ క్యాడర్ జోష్

**రుద్రూర్ ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ పెద్దదిక్కుగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రాక ఆ పార్టీ క్యాడర్ లో, కార్యకర్తల్లో నయా జోష్ నింపుతోంది. రుద్రూర్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ హయంలోనే అభివృద్ధి చెందిందని ఆయన స్పష్టం చేశారు. ఉప ఎన్నికలు వస్తే బాన్సువాడలో తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. ఈ నెల 27న వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు బిఆర్ఎస్ మండల ఇన్చార్జి గార్ల మధు, ఆర్. పోచయ్య, జక్రి నరేందర్ పట్ల సంతోష్ తదితరులు ఉన్నారు.









## రైతు మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్

**ప్రజా జ్యోతి బాల్కొండ ఆర్ సి** బాల్కొండ: తెలంగాణ రైతు మహోత్సవం కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులురైతు మహోత్సవం కార్యక్రమంలో మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్ రావుగారు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ,ఎమ్మెల్యేలు మరియు నియోజకవర్గ ఇంచార్జి లతో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ " రైతులతో, నాయకులతో , అధికారులతో, కలిసి పాల్గొన్నారు.

# వ్యవసాయ, ఉద్యానవన, పశు వైద్య, మత్స్య శాఖ కిసాన్ మేళా

## గిరిరాజ్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్



**రామారెడ్డి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల ప్రాంత గ్రామ ప్రజలందరూ ఈ యొక్క కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ, ఉద్యానవన, పశు వైద్య, మత్స్య శాఖ ల ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమాన్ని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు. రైతులు మంగళవారం బస్సుల ద్వారా సమావేశ మందిరానికి ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రైతుల ఉద్దేశించి శాస్త్రవేత్తలు పలు అంశాలపై వ్యవసాయ, ఉద్యానవన, పశువైద్య మరియు మత్స్యశాఖల శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అదేవిధంగా ఉత్తమ రైతులు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన రైతుల అనుభవాలు ప్రైవేట్ సంస్థలు, స్టార్టప్స్, బ్యాంకులు, ఎఫ్ పి ఓ లకు సంబంధించిన(150) స్టాళ్లు వారి వారి శాఖల యంత్రాల ఉత్పాదనలు రైతులకు విక్షించేందుకు ఏర్పాటు చేయడం జరిగింది.
జరుగుతునది.కార్యక్రమంలో భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు పంటలు, మార్కెటింగ్, కొత్త సాంకేతికతలపై విలువైన సమాచారం లభిస్తుంది. అందరూ తప్పకుండా పాల్గొని నూతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఈ యొక్క సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. తద్వారా రైతులు లాభదాయకమైన పంటను పండించే దిశగా మార్పు తీసుకురావడానికి ఈ యొక్క కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.



## 76వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు

### వృద్ధురాలికి సకాలంలో రక్తం అందజేత

### రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 21.** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మల్లుపేట్ గ్రామానికి చెందిన బాలవ్వ (68) కు అత్యవసరంగా ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డి లో ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తాన్ని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు జిజిహెచ్ రక్తనిధి కేంద్రంలో 76 వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేసినప్పుడే వారి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, రక్తదానం చేసే వారిలో గుండెపోటు, కొలెస్ట్రాల్,క్యాన్సర్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం చాలా వరకు తక్కువ అని అన్నారు. తలసేమియా చిన్నారుల కోసం,ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రాలకు కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం రక్తదాన శిబిరాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,బుక్క రజనిబాలు టెక్నీషియన్ ప్రమోద్ లు పాల్గొనడం జరిగింది.



## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**రామారెడ్డి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల ప్రజా ప్రతినిధులు,ప్రజలు, రైతు అందరు మంగళవారం భూభారతి చట్టం గురించి అవగాహన సదస్సు కార్యక్రమం రామారెడ్డి రైతు వేదిక నందు ఉదయం 9.00 గంటలకు నిర్వహించ బడుతుంది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరు కానున్నారు. రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు భూ భారతి పై మీ సందేహాలను నివృత్తి చేసుకోగలరు.అని పత్రిక మూలంగా తెలిపారు.



## రైతు మహోత్సవ సభను సందర్శించిన కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 21.** నిజామాబాదులో సోమవారం ప్రారంభమైన రైతు మహోత్సవ సభను కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు ఆదివారం రోజు సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామానికి చెందిన లోకోటి యమునకు ప్రభుత్వ సబ్సిడీపై పవర్ విడర్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పవర్ విడర్ అసలు ధర 63000 కాగా, రైతు వాటా 33000, గవర్నమెంట్ సబ్సిడీ 30000 రూపాయలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హిమ వర్షా అగ్రికల్చర్ కామారెడ్డి ద్వారా ఆ పవర్ విడర్ ను అందించడం జరిగిందనీ పేర్కొన్నారు.



## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నంద రమేష్

**రామారెడ్డి ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గం ఎన్నిక కావడం సంతోషంగా ఉందని మాజీ జెడ్పిటిసి ఆనందం వ్యక్తం చేశారు. తమతో 2014 నుంచి 19 వరకు ఉమ్మడి జిల్లాలో జెడ్పిటిసిగా పనిచేశారు. నంద రమేష్ మళ్లీ లాయర్ గా రాణించడం గొప్ప విషయం అన్నారు. అంతే కాకుండా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుని ఎన్నిక కావడం తో వారు సోమవారం కామారెడ్డిలో శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఉమ్మడి వర్ని మండల మాజీ జెడ్పిటిసి గుత్ప భాస్కర్ రెడ్డి, ఉమ్మడి దోమకొండ మండల మాజీ జెడ్పిటి సి మధుసూదన్ రావు, రవీందర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## నివాసపు రేకుల షెడ్డు దగ్ధం

### రెండు లక్షల నగదు, బంగారం, వెండి, గేదె 20 కోళ్ళు బూడిద పాలు



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 21** జుక్కల్ మండలంలోని గుండూరు గ్రామంలో ఆదివారం రాత్రి సుమారు రెండు గంటల సమయంలో విద్యుత్ షాక్ తో నివాసపు రేకుల షెడ్డు దగ్ధమైనట్లు బాధితురాలు సుమిత్ర బాయి తెలిపారు. ఇందులో రూ.2 లక్షల నగదు తో పాటు ఒక గేదె, 20 కోళ్ళు, తులం బంగారం, పది తులాల వెండి, కాలి బూడిదయినాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని సోమవారం రెవెన్యూ అధికారులకు తెలుపగా ఆరి రాం పటేల్ సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. బాధితురాలికి ప్రభుత్వం తరపున వచ్చే డబ్బులను అందే విధంగా కృషి చేస్తామని తాసిల్దార్ మహేశ్వరి పేర్కొన్నారు.ఇట్టి విషయాన్నిపై స్థాయి అధికారులకు నివేదిక పంపించామని తెలిపారు. అయితే విషయం తెలుసుకున్న గ్రామస్తులు తండలుగా వచ్చి కుటుంబీకులను చూసి కన్నీరు మున్నీరయ్యారు.అసలే పేద కుటుంబంపైగా డబ్బులు చేతికి అందకుండా పోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నవారికి గ్రామస్తులతో పాటు ప్రజాప్రతినిధులు ఆమెకు ఓదార్చారు. గ్రామ మాజీ సర్పంచ్ దేవిదాస్, మాజీ ఎంపీపీ బసవంతరావు శెట్కార్ తదితరులు కుటుంబీకులను పరామర్శించారు.



### అమెరికా ఉపాధ్యక్షుడు

# జేడీ వాన్స్ గో బ్యాక్


## సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘాలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 21** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ గో బ్యాక్ పేరుతో సోమవారం దేశవ్యాప్త నిరసనలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘాలు పిలుపు మేరకు దానిలో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జిల్లా కన్వీనర్ మోతిరామ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మోతిరామ్ నాయక్ తో పాటు కో కన్వీనర్స్ జబ్బర్ నాయక్, ప్రకాష్ నాయక్, నరసన్న లు పాల్గొని మాట్లాడుతూ సోమవారం వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడం కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ మన దేశానికి వచ్చి వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాడు, ముఖ్యంగా మనం పండించే ప్రతి పంటపై సుంకం విధించాలని ఎగుమతి దిగుమతి శు ంకాలను పెంచడం కోసం, వాటితోపాటు మన దేశ పంటపై సర్వాది హక్కు అమెరికా కలగలించుకొని మన వ్యవసాయాన్ని మన దేశాన్ని దెబ్బతీయాలని ఒప్పందం కుదుర్చుకుంటున్నారన్నారు. దేశంలో అనేక దేశాలు సుంకాలపై ఎదురు తిరిగినాయి కానీ మన దేశ ప్రధాని మోడీ మాత్రం తనకు స్నేహంగా ఉంటూ మన దేశం సర్వసంపదని అమెరికాని అంటగట్టాలని చూస్తున్నారు దానికి దేశ ప్రజలు పౌరులు గుర్తించి పోరాటంలోకి రావాలని, రైతులు, ప్రజలు ఎదురు తిరిగి పోరాడాలని పిలుపునిచ్చారు. ఇదే ఒప్పందం కనుక జరిగితే సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్త పోరాటం సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ నాయక్, మల్లేష్, చంద్రకళ, నర్సమ్మ, వసంతరావు, నర్సింలు, భూమయ్య, యాదయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ ఖనన ప్రక్రియను నిలిపివేయాలి!

## ఏప్రిల్ 22 లెనిన్ 155 వ జయంతి..!

### జె.జె.సి.పి. బాబూరావు, రీసెర్చ్ స్కాలర్



**రామారెడ్డి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** ప్రప్రథమ సోషలిస్ట్ రాజ్య నిర్మాత, రష్యా మాజీ అధ్యక్షుడు వి.ఐ.లెనిన్ అంత్యక్రియలకు రష్యన్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రసార మాధ్యమాలు వెల్లడిస్తున్నాయి. ఈ రకంగా 'లెనిన్ చనిపోయిన 101 ఏళ్లకు అంత్యక్రియలు నిర్వహించాలి' అని రష్యన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. లెనిన్ భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం రెడ్ స్క్వేర్ మ్యూజియంలో 1930 నుండి ప్రజల సందర్శనార్థం గత 95 ఏళ్లు పైగానే పటిష్టంగా భద్రపరుస్తూనే ఉన్నారు. కాని ఇప్పుడు 'సామాన్యుల మాదిరిగా లెనిన్ భౌతికకాయానికి 2025 సెప్టెంబర్ 3 నాడు ఆయన స్వస్థలం ఉల్యాన్వోస్కోలో ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారులు హాజరయ్యే కార్యక్రమంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలి' అని రష్యా అంతర్గత శాఖా నిర్ణయించడం గమనార్హం. ఈ తరుణంలో లెనిన్ మృతదేహాన్ని ఈ క్రమంలో నిత్యం వేలాది మంది సందర్శించే లెనిన్ మ్యూజియం శాశ్వతంగా మూతపడబోనుండడం విచారకరం.1924 జనవరి 21 నాడు వ్లాదిమిర్ లెనిన్ 53 సంవత్సరాల వయసులో మరణించాడు. ఆయన మరణించిన రెండు రోజుల తర్వాత సోవియట్ దళాలు లెనిన్ మృతదేహాన్ని గోర్కిలోని ఆయన ఇంటి నుండి రైలులో మాస్కోకు తీసుకెళ్లి అక్కడ హౌస్ ఆఫ్ ది యూనియన్స్ యొక్క గ్రాండ్ హాలులో ఒక శవపేటికలో ఉంచి మూడు రోజుల పాటు ప్రజల సందర్శనార్థం ఉంచి జనవరి 27 నాడు మృతదేహాన్ని రెడ్ స్క్వేర్‌కి తరలించారు. ఆయన మృతదేహాన్ని సంతాపానికి వచ్చేవారు సందర్శించడానికి అనువైన నిర్మాణాన్ని నిర్మించే పనిని ఆర్కిటెక్ట్ అలెక్సీ షుసెవ్ అప్పగించారు. మాస్కో లోని క్రెమ్లిన్ గోడకు దగ్గరగా ఉన్న రెడ్ స్క్వేర్‌లో నిర్మించిన చెక్క సమాధి లోపల జనవరి 27 నాడు లెనిన్ ని శవపేటికలో ఉంచారు.మాస్కోలోని రెడ్ స్క్వేర్ అంచున క్రెమ్లిన్ గోడల పక్కన సోవియట్ యూనియన్ వ్యవస్థాపక పితామహుడు వ్లాదిమిర్ లెనిన్ మృతదేహాన్ని సంరక్షించిన రాతి సమాధి ఉంది. చరిత్ర అంతటా ఇతర ప్రపంచ నాయకులను ఎంబామ్ చేసి తరువాత ఖననం చేసినప్పటికీ లెనిన్ మరణించిన ఒక శతాబ్దం తర్వాత కూడా ప్రత్యేక పర్యవేక్షణ చర్యల మూలంగా ఆయన భౌతికకాయం చెక్కుచెదరకుండా అలానే ఉండడం ప్రత్యేకతని సంతరించుకుంది.లెనిన్ మృతదేహాన్ని పూర్తిగా ఆచరణాత్మక కారణాల వల్లే ఎంబామ్ చేశారు అని స్పష్టంగా చెప్పవచ్చు. సోవియట్ యూనియన్ యొక్క ఆదర్శాలు లెనిన్ సమాధి ద్వారా ప్రతిబింబిస్తూనే ఉన్నాయి. సోవియట్ ప్రజలు కమ్యూనిస్ట్ శ్రమ ఫలాలను అందరూ ఆస్వాదించగల ప్రకాశవంతమైన భవిష్యత్తు కోసం ఎదురుచూడాలని ఆయన సమాధి చెప్పకనే చెబుతుండటం గమనార్హం. 'నేడు మాస్కో నడిబొడ్డున లెనిన్ సమాధి కమ్యూనిస్ట్ శక్తికి ఒక ముఖ్యమైన చిహ్నంగా మారింది' అని చెప్పవచ్చు.ఆర్కిటెక్ట్ అలెక్సీ షుసేవ్ రూపొందించిన పాలరాయి , పోర్ఫిరీ , గ్రానైట్ మరియు లాబ్రడోరైట్‌లతో కూడిన కొత్త శాశ్వత రాతి సమాధి నిర్మాణం పదహారు నెలలు కొనసాగి చివరకు 1930 అక్టోబర్‌లో పూర్తయినప్పటి నుండి లెనిన్ మృతదేహాన్ని దాదాపు నిరంతరం ప్రజల సందర్శనార్థం ఉంచారు. 1941 అక్టోబర్ నెలలో రెండవ ప్రపంచ యుద్ధంలో రష్యాలో గ్రేట్ పేట్రియాటిక్ యుద్ధంగా పిలువబడే సమయంలో మాస్కోను స్వాధీనం చేసుకునే అవకాశం కనిపించినప్పుడు లెనిన్ మృతదేహాన్ని సైబీరియాలోని త్యూమెన్‌కు తరలించి యుద్ధ విరమణ తర్వాత ఆయన భౌతికకాయాన్ని తిరిగి యథాస్థానానికి తీసుకురావడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు.1991 లో సోవియట్ యూనియన్ పతనం చెందే వరకు లెనిన్ మృతదేహం నిరంతర సంరక్షణ పనులకు సోవియట్ ప్రభుత్వం నిధులు సమకూర్చింది. 1991 తర్వాత ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని నిలిపివేయగా ఆ తర్వాత సమాధికి ప్రైవేట్ విరాళాల ద్వారా నిధులు సమకూర్చారు. 2012 నుండి సమాధి పునాది పునర్నిర్మాణానికి నోచుకుని 2013 నాడు తిరిగి తెరవబడింది. 2016లో రష్యన్ ప్రభుత్వం తన మునుపటి నిర్ణయాన్ని మార్చుకుని లెనిన్ మృతదేహాన్ని సంరక్షించడానికి 13 మిలియన్ రూబిళ్లు ఖర్చు చేస్తామని ప్రకటించి ఆ దిశగానే ముందుకు సాగింది. 1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత లెనిన్ భౌతికకాయాన్ని క్రెమ్లిన్ వాల్ నెక్రోపోలిస్‌కు తరలించాలనే ఆలోచన బహిరంగంగా తీవ్ర చర్చనీయాంశమైంది. 'లెనిన్ సమాధిని కూల్చివేసి సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని వోల్కోవ్ స్మశానవాటికలో ఆయన తల్లి మరియా అలెగ్జాంద్రోవ్నా ఉలియానోవా పక్కన లెనిన్ భౌతికకాయాన్ని ఉంచాలి' అని రష్యన్ ఆర్థోడాక్స్ చర్చి మద్దతుతో అప్పటి రష్యా అధ్యక్షుడు బోరిస్ యెల్ట్సిన్ ప్రణాళిక రచించారు. అయితే ఆనాడు యెల్ట్సిన్ వారసుడు వ్లాదిమిర్ పుతిన్ అభ్యంతరం వ్యక్తం చేయడం గమనార్హం. ఆర్థిక భారం దృష్ట్యా లెనిన్ అంత్యక్రియలు నిర్వహించాలి అని ప్రభుత్వం భావిస్తుంది అని రియా నోవెస్టి ఏజెన్సీ వెల్లడించడం గమనార్హం. 'లెనిన్ మృతదేహాన్ని సంరక్షించడానికి చాలా ఎక్కువ ఖర్చు కావడంతో ఆర్థిక కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకోబడింది. లెనిన్ చనిపోయి 100 ఏళ్ళు దాటి 101 ఏళ్ళు కావస్తుంది. ఆయన భౌతికకాయాన్ని భద్రపరచడం కోసం ప్రతి నెల ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. ఇలా 100 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న మృతదేహాన్ని సంరక్షించడానికి అవసరమైన నెలవారీ అవసరాలను మేము ఇకపై తీర్చలేము. ఇది ఆర్థికంగా భారమవుతుంది' అని రష్యా ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి పేర్కొనడం ఏమాత్రం సహేతుకం కాదు. రష్యన్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఆయా భావాజాలాలతో సంబంధం లేకుండా కమ్యూనిస్టులు మరియు కమ్యూనిస్టు యేతరులు లెనిన్ అంత్యక్రియలు నిర్వహించడంపై తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు. అందువల్ల ప్రభుత్వ నిర్ణయం ఏమాత్రం ఆమోదయోగ్యం కానేకాదు. ఒక రకంగా ప్రభుత్వ నిర్ణయం 101 ఏళ్ళ చరిత్ర ఉన్న లెనిన్ భౌతికకాయానికి ఘోర అవమానాన్ని మిగుల్చగలదు అని చెప్పవచ్చు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రష్యన్ ఫెడరేషన్ కమ్యూనిస్ట్ పార్టీ ప్రెస్ ఆఫీస్ తీవ్ర అసంతృప్తిని వెల్లడించి అధ్యక్షుడు పుతిన్‌ను వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని దానిని రద్దు చేయాలని పిలుపునివ్వడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. అందువల్ల ఇకనైనను రష్యన్ ప్రభుత్వం లెనిన్ ఖనన ప్రక్రియను నిలిపివేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ఈ దిశగా అంతర్జాతీయంగానూ కమ్యూనిస్ట్ శక్తులు రష్యన్ ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాల్సిన అవసరం తప్పకుండా ఉంది. అంతిమంగా 'లెనిన్ వ్యక్తిత్వ ఆరాధనను సజీవంగా ఉంచడానికి, సోవియట్ చట్టబద్ధతను నిలబెట్టడానికి మరియు అసాధారణంగా విలాసవంతమైన అంత్యక్రియల అవసరాన్ని నివారించడానికి బలీయమైన కమ్యూనిస్ట్ రాజ్యాన్ని స్థాపించిన లెనిన్ ఆశయాలకు నేడు లెనిన్ భౌతికకాయం ప్రతిరూపంగా నిలుస్తుంది' అని ఘంటాపథంగా చెప్పవచ్చు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

## జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.పోలీస్ స్టేషన్ల తనిఖీలలో భాగంగా సోమవారం నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీసు స్టేషన్ పరిసరాలు,రికార్డుల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించి 40 రోజులు కావస్తుందని,జిల్లాలో దొంగతనం కేసులు ఎక్కువగా ఉన్నాయని,ఈ తరహా కేసులు తగ్గించేందుకు గ్రామాల్లోని యువకులు రాత్రి వేలలో గస్తీ నిర్వహించాలని,జిల్లాలోని 25 మండలాల్లో మండలానికి ఒక గ్రూప్ తయారు చేసి చేసి గ్రామాల యువకులతో కలిసి దొంగతనల కేసులు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయని గత మూడు సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల్లో 270 మంది మృతి చెందారని,ఈ సంవత్సరం నాలుగు నెలల్లోనే 70 మంది మృతి చెందినట్లు తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే ఇంజనీరింగ్ డిఫెక్ట్లను కనిపెట్టి ప్రమాదాలను 50 శాతానికి తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.అలాగే జిల్లాలో ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని,కల్తీ కల్లు వలన ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని సొంత లాభం కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడద్దని సూచించారు.కల్తీకల్లు పై నిరంతరం అవగహన సదస్సు నిర్వహించి తరచూ దాడులు నిర్వహిస్తామని తెలిపారు.జిల్లాలో మనీలాండరింగ్ ఎక్కువగా ఉందని,అధిక వడ్డీతో పేద ప్రజల నడ్డిని విరుస్తున్నారని ఆస్థిని తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకొని అధిక వడ్డీతో వసూలు చేస్తున్నారని,జిల్లాలో 63 మందిని తనిఖీ చేయగా 19 మందిపై మనీ లాండరింగ్ కేసులు నమోదు చేశామని,వీటిపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారిపై స్పీడోమీటర్ ను ఏర్పాటు చేస్తామని, అధిక స్పీడ్ కు కళ్లెం వేస్తామని అన్నారు. నూతనంగా నిర్మించి వదిలేసిన బ్యారక్ ను వారంరోజుల్లోనే అందుబాటులోకి తెస్తామని, పోలీస్ క్వార్టర్స్ కు, పునరుద్ధరణ, మరమ్మతులు చేసి సిబ్బందికి అందిస్తామని అన్నారు.వారి వెంట ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసు,స్థానిక ఎస్సై మల్లారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

